




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 11

# పదికి పది సీట్లు కానుకిస్తాం



- బుల్లెట్ ఎంఎల్‌ఏ మీకుండు...
- గోదావరి వరదలప్పుడు అటు నేను, ఇటు కాంతారావు
- ప్రజల్ని కంటికి కాపలా కాచి కాపాడుకున్నాం..
- సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వాన్ని గెలిపించాలి
- బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- మణుగూరు, బూర్గంపాడులో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.35.40 కోట్లతో పలు అభివృద్ధి పనులు

**మణుగూరు, బూర్గంపాడు, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకిస్తామని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొనానరు. మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కల్యాణ మండపంలో ప్రభుత్వ విప్ రేగ కాంతారావు అధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మంత్రి మాట్లాడారు. పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరి ఉన్నాడు.. పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టం. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ది కోసం పని చేస్తాడు.. నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసు.. సెక్రటేరియట్ లో చూస్తూనే ఉంట. ఆర్టీసి నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఅర్ ఇచ్చిన ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.5 కోట్లు వెచ్చించడం మంచి విషయమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా రవాణా, ప్రజల అస్తి.. పౌర సేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25 కోట్లు కేటాయించడం వారికే సాధ్యమైందన్నారు. దండాలు పెట్టుకుంటు.. తల నిమురుకుంటు.. మెడ వంకర పేట్టి కౌగులిలించుకుంటే జరిగుతదా అభివృద్ధి అని ప్రశ్నించారు. నిధుల వేట కోసం రేగ కాంతారావు నిత్యం తిరుగుతారు. అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండటం మీ అదృష్టం. ఇలాంటి వాళ్ళను గెలిపించుకోవాలి. బిఆర్ఎస్ ప్రభుత్వంను తెచ్చుకోవాలనానరు. కాంగ్రెస్ పార్టీకి బ్యాటరీ ఛార్జింగ్ ఏ ఉండడు. అది ఏనాడో ఎప్పుడో తుప్పుపట్టిపాయింది. మళ్ళీ పని చేయదు. కరోనా సమయంలో మీరేం చేశారు..? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తాం. మేం పనిచేశామని. బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది.. కార్యకర్తలు తమకు తోచిన రీతిలో పని చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చినం..కొన్ని ఏళ్ల పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. గోదావరి వరదలు వచ్చాయి.. ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణం అంటే ఒక్క ప్రాణం పోకుండా కంటికిరెప్పలా కాపాడుకున్నాం. గోదావరి అటువైపు నేను .. ఇటు వైపు రేగ కాంతారావు 11లో..

## చంద్రబాబు అరెస్ట్‌పై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

### జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు



**ఖమ్మం :** ఏపిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తెలుగు తమ్ముళ్లు భగ్గుమన్నారు. రాస్తారోకోలు, ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఏపి సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఖమ్మంలో టిడిపి నాయకులు జెడ్పీ సెంటర్‌లో నిరసన తెలిపారు. కల్లూరు, ఏన్కూరు, కారేపల్లి, మధిర, ఎర్రుపాలెం, బోనకల్ తదితర మండలాల్లో నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ నిరసనలు జరిగాయి.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం..

### మాజీ మంత్రి తుమ్మల



**దమ్మపేట, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** ఏపిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులను కాలారాస్తూ రాజకీయ కక్ష్య తో చంద్రబాబు పట్ల వ్యవహారించిన తీరు దుర్మార్గమని పేర్కొన్నారు. పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రి గా పని చేసిన చంద్రబాబు పై అసత్యాలతో కట్టుకథలతో ఆయన ప్రతిష్ఠ దెబ్బతీసే కుట్ర చేశారని, కనీస న్యాయ సూత్రాలు పాటించకుండా మాజీ ముఖ్యమంత్రి పట్ల అమర్యాదగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నాని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కమిటీల్లో జిల్లా నేతలకు చోటు

### కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ సభ్యులుగా మువ్వా విజయ్‌బాబు
### ఎలక్షన్ మెనేజ్‌మెంట్ కమిటీలో మాజీ మంత్రి సంభాని
### మ్యానిఫెస్టో కమిటీ సభ్యులుగా చందాలింగయ్య,
### పొంగులేటి శిబిరంలో జోష్...!





**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం బ్యూరో) :** ఏఐసిసి ప్రకటించిన పలు కమిటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నేతలకు చోటు లభించింది. ఎలక్షన్ మెనేజ్‌మెంట్ కమిటీ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ చోటు 11లో..

## చంద్రబాబు అరెస్టును ఖండించిన టిడిపి

**బోనకల్, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ పేర్కొన్నారు.



శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ మచ్చా లేని చంద్రబాబు నాయుడును కావాలని ఉద్దేశపూర్వకంగా సైకో ముఖ్యమంత్రి జగన్ అక్రమంగా అరెస్టు చేయించారని అన్నారు. కనీసం ముందస్తు సమాచారం లేకుండా జెడ్ ప్లస్ కేటగిరీ ఉన్న వ్యక్తిని తెల్లవారుజామున మూడు గంటలకు అరెస్టు చేయటం చాలా దారుణం అన్నారు. ఇలాంటి చర్యలతో జగన్ తన స్థాయిని ఇంకా దిగజార్చుకున్నారని, కనీసం ఎఫ్ఐఆర్లో పేరు లేకుండా వ్యక్తిని అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. రోజురోజుకీ తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక జగన్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, ఇలాంటి చర్యలకు ప్రతి చర్య తప్పనిసరిగా అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని ఎద్దేవా చేశారు. తమ నాయకుడి 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి మచ్చ లేదని,ఇలాంటి అక్రమ కేసులు న్యాయస్థానంలో నిలబడవని తమ నాయకుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ మండల నాయకులు ఏసు పోగు నాగేశ్వరరావు మండిపూడి గోర్కే సాదినేని సీతారామకృష్ణ మామిళ్ళ నరసింహారావు ఏనుగు శంకర్ పాల్గొన్నారు.

## పలువురిని కలిసిన పాలకుర్తి....

**వైరా టౌన్, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరుపున తనకు టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేశానని మద్దతు ఇవ్వాలని పలువురి నాయకులను పాలకుర్తి.నాగేశ్వరావు కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలను తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టె రైతులకు ఒకేసారి 2లక్షల



ఋణమాఫీ,మహిళల సాధికారిక నిర్ణయాలు, విద్య వైద్య,ఉద్యోగ రంగాల అవకాశాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ముందుగా ప్రముఖ వ్యాపారవేత్త దాల్ మిల్లుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నంబూరు.మధు మిట్టపల్లి రమణ. నంబూరి శ్రీనివాసరావు. బండారు రామారావు. మిట్టపల్లి జగన్నాథం. షేక్ సొందు సాహెబ్ తదితరులను కలిసి తను అభ్యర్థిత్వాన్ని సహకరించగలరని కోరారు. గత 1994 నుండి కాంగ్రెస్ పార్టీ లో పనిచేసి అనేక సామాజిక కార్యక్రమాల్లో నిర్వహించానని వైరా నియోజక వర్గం ఏర్పాటునుండి ఎస్టి ఎరుకుల కులాన్ని గుర్తించటం లేదని రాజకీయ పార్టీలైన ప్రతి సారి ఎస్టి (లంబాడీ) వర్గానికి ఇచ్చి తమ జాతి వారిని విస్మరిస్తున్నారని అన్నారు. పార్టీ టికెట్ తనకు ఇప్పించేందుకు రాష్ట్ర,జిల్లా నాయకత్వాన్ని కలిసి విన్నవించానని గుర్తు చేశారు.

## నేడు ద బెస్ట్ పాజిటివ్ ఎక్స్పీరియన్స్ పుస్తకావిష్కరణ

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** ఖమ్మంకు చెందిన ఇంజం నిషాంత్ ఆంగ్లంలో రచించిన ద బెస్ట్ పాజిటివ్ ఎక్స్పీరియన్స్ పుస్తకావిష్కరణ ఆదివారం ఖమ్మంలో జరగనుంది. భక్తరామ దాసు కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు పుస్తకావిష్కరణ జరగనుండగా ఈ కార్యక్రమంలో పలువురు కవులు, సామాజిక స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొంటారని న్యూఇరా విద్యా సంస్థల ఛైర్మన్ ఇంజం రమణారావు తెలిపారు. అమెరికాలో స్థిరపడిన నిషాంత్ తన అనుభవాలు, అమెరికా ఆచార వ్యవహారాలు, నడవడిక, స్థానిక అనుభవాలను తెలియజేస్తూ 11 కథలతో కూడిన ఈ పుస్తకాన్ని రచించారు.

## బిజెపి ఖమ్మం టికెట్ కోసం కుమిలి దరఖాస్తు

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** బీజేపీ ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఖమ్మం నియోజకవర్గ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో తన దరఖాస్తును అందచేశారు. ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షునిగా పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న తనకు బీసీ సామాజిక వర్గం నుండి, యువకుడైన తనను పరిశీలన లోకి తీసుకోవాలని కోరారు.



# కళ్యాణ లక్ష్మి పథకం తెచ్చిందే కెసిఆర్

**కల్లూరు టౌన్, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** కల్లూరు మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన 67 మంది లబ్ధిదారులకు శనివారం కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న రైతు వేదికలో ఎంఎల్ఏ సండ్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలేవీ కూడా పెళ్ళైన పేదలకు ఎటువంటి సహాయం చేయలేదని కెసిఆర్ ఒక్కడే ఈ పేదింటి ఆడపడుచు లందరు ఆనందంగా ఉండాలని ఆలోచించి ఈ పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు అండగా నిలిచి కల్లూరు మండల పరిధిలోని రాము, జ్యోతి దంపతులను ఉద్యమ దంపతులుగా గుర్తించి కెసిఆర్ జ్యోతి కు జిల్లా స్థాయిలో ఉద్యోగం ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు ,జెడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, రైతు



సమన్వయ కమిటీ కన్వీనర్ లక్కినేని రఘు,తాసిల్దారు బాబ్జీ ప్రసాద్, బోబోలు లక్ష్మణ రావు,పేదకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ లు పాల్గొన్నారు




## రెజొనెన్స్ శ్రీనగర్లో ''తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు''

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో ప్రజా కవి, ప్రజాసామ్యవాది, మానవతావాది, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ, కాళోజి తెలంగాణ ప్రాంత విలువైన సాహిత్యపు ఆస్తి అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో అణిచివేయబడిన తెలంగాణ యాస, భాషలు నేడు పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలుగా పొందుపరచి మన యాస, భాషలకు అద్భుతమైన గౌరవం తెచ్చుకున్నామన్నారు. మన ప్రాంత మాండలికాలను, యాసను బావితరాలకు అందించాలని తెలియజేస్తూ అందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని సమకాలిన అంశాలను తన కవితలుగా తెలంగాణ యాస, భాషలలో చూపిస్తూ తెలంగాణ భాషా సౌందర్యాన్ని అందరికి అర్థమయ్యేలాగా సామాజిక చైతన్యాన్ని కలిగించిన ఉద్యమకవి అంటూ వారి సాహిత్య సేవను, పోరాటజీవితాన్ని, ప్రజాహితాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## న్యూఇరా పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ద్వారా తెలుగు భాష మీద మక్కువని స్థానిక న్యూఇరా పాఠశాల మరోసారి రుజువు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాల ఛైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డా.పి.భూమేశ్వరరావు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కవులు, పండితులు, మేధావులు ఆఖరికి పరభాషా కోవిదులు కూడా మెచ్చుకున్న భాష మన తెలుగు భాష అన్నారు. మన భాష మాట మాత్రమే కాదు, భావాన్ని కూడా తెలియజేస్తుందన్నారు. సాంప్రదాయ దుస్తులతో విద్యార్థిని విద్యార్థులు వచ్చి పాటలు, పద్యాలు వాటి తాత్పర్యాలు, పొడుపుకథలు చెప్పి భాషా పరిజ్ఞానం పెంపొందించుకునేల వ్యవహరించడం ఆనందాన్ని కలుగజేసిందని. వారిని అలా తీర్చిదిద్దినందుకు తెలుగు అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

### శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్లో

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

### తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వని కాళోజి : మల్లెంపాటి శ్రీధర్

ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) : స్థానిక మమత ఆసుపత్రి రోడ్లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల నందు ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా శనివారం ఘనంగా తెలుగు భాషాదినోత్సవాన్ని జరిపించారు. పాఠశాల ఛైర్మన్ శ్రీమల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడని, తన బ్రతుకంతా తెలంగాణానికి ఇచ్చిన మహనీయుడని, వైతాళికుడని ప్రసంశించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ''అన్యాయాన్ని ఎదిరించినవాడే నాకారాధ్యుడని'' గర్వంగా చెప్పిన విప్లవవాది అని, ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ప్రతి ఒక్కరు తనను ఆదర్శంగా తీసుకొని తెలుగు భాషకు కృషి చేయాలని కోరారు. పాఠశాల డి.జి.యం, శ్రీచేతన్ మాధుర్ మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వాస్య రచన, వకృత్వ పోటీలు నిర్వహించి



బహుమతులు అందచేశారు. కొందరు విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. జయప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టివిఎస్.శర్మ, రాజ్కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, రాజశేఖర రెడ్డి, నవీన్, రామారావు, లక్ష్మీనరసింహ, నరేష్, ప్రైమరీ ఇన్చార్జ్ హిమబిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

**– తెదేపా జిల్లా నాయకులు ఆరేం రామయ్య**

**ఏన్కూరు, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఆరేం రామయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆరేం రామయ్య మాట్లాడుతూ.. నేరగాళ్ళు పాలకులైతే ప్రజాస్వామ్యవాదులంతా జైళ్లలో మగ్గిపోతారనే దానికి చంద్రబాబు అక్రమ అరెస్టు నిదర్శనమని మండిపడ్డారు. ఆర్థిక ఉగ్రవాది, 30కి పైగా కేసుల్లో ఏ1 నిందితుడైన జగన్ నాలుగు దశాబ్దాలకు పైగా నిప్పులా బ్రతికిన చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి రోజుగా అభివర్ణించారు. 40 ఏళ్లుగా అవినీతి మరకలేని విజనరీ లీడర్ చంద్రబాబు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, కోపెల శ్యామల, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు, మండల నాయకులు తాళ్లూరి అప్పారావు, బరపటి శ్రీనివాసరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాములు సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**ఏన్కూరు, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** తెలంగాణ ముదిరాజ్ సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామానికి చెందిన చింతనబోయిన సీతారాములును శనివారం మండల కేంద్రంలోని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ శాలువా కప్పి, స్వీట్లు తినిపించారు. అనంతరం సీతారాములు ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ కు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, మండల నాయకులు యంద్రాతి మోహన్ రావు, ఏరువ నవీన్, పూర్ణకంటి నాగరాజు, బట్టు హనుమంతరెడ్డి, వేణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరులో పోటీ చేస్తా... ఆశీర్వదించండి

..గిరిజన నేత గుగులోత్ సురేష్ నాయక్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నానని, తనను ఆశీర్వదించి గెలిపించాలని గిరిజన నేత గుగులోత్ సురేష్ నాయక్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి వారికి సేవలు చేశానని విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేసే విషయంలో పోరాటం చేసి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విద్యార్థులకు న్యాయం చేశానని, వృద్ధులకు వికలాంగులకు అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయించాననీ తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేశానన్నారు. జిల్లా లోని అన్ని మండలాల విద్యార్థులకు వారీ కళాశాలల నుంచి సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా పోరాటం చేసి విద్యార్థులకు ఆసరాగా నిలిచాననీ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాలలో పర్యటిస్తాననీ పేద ప్రజలకు చైతన్యం చేసే వచ్చే సాధన ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం స్వాతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తానని తనను గెలిపించాలని కోరారు.



## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరల నిరుద్యోగ ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా దమ్మాయిగూడెం గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల జోన్ కన్వీనర్ నాగటి సురేష్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులధరలు ఆకాశంలో ఉన్నాయని, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. వెంటనే ధరల్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం జోన్ కన్వీనర్ నాగటి సురేష్ తుళ్లూరు నాగేశ్వరరావు గ్రామ శాఖ కార్యదర్శి చామకూరి కోటయ్య మండల నాయకులు బోడ పట్ల సతీష్ గౌడ్, వడ్డెబోయిన నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి

– చంద్రబాబు అరెస్టు అనైతికం – జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి



**కారేపల్లి, సెప్టెంబర్9 (మనం న్యూస్) :** ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించాల్సిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న చర్యలతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు ఖండనగా శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల తెదేపా శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు లక్షల పైచిలుక యువతకు నైపుణ్యం అందించి, 64 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించేందుకు ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టును చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి ఈ విధమైన చర్యలకు పూనుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోతామని విషయం అర్థమైన జగన్మోహన్ రెడ్డి మతితప్పి ఇలాంటి చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ అరెస్టును ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ్గారపు ముఖర్జీ, చిన్ని శ్రీనివాస రావు, కంచి రమేష్, ఎండి యాకూబ్ అలి, గంగరబోయిన శ్రీనివాసరావు, పోలూరి రామారావు, ముప్పారపు వెంకటేశ్వర్లు, ఉన్నం నాగేశ్వరరావు, దుగ్గినపుడి కొండలరావు, కాసాని లక్ష్మీనారాయణ, కొత్త తిరుపయ్య, అలెం వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఎస్ కే బందేఅలి తదితులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ధర్నా



**పాల్వంచ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి టిడిపి నాయకులు నిరసన తెలిపారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని రానున్న సాధారణ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ ఓడిపోతుందని లేనిపోని కేసులు అంటగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రా ప్రజలు జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నయీమ్ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** బిఆర్ఎస్ అశ్వాపురం మండలం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నయీమ్ పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, అశ్వాపురం గ్రామ ఉపసర్పంచ్ భూక్య చందూలాల్, గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ, ముస్లిం మైనారిటీ గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ, ప్రధాన కార్యదర్శులు షేక్ చాంద్ పాషా, షేక్ సత్తార్, ఎండి అమర్, షేకు అబ్దుల్ బారి, షేక్ వాయిద్, షేక్ అన్సారి, అబ్దుల్ అజీజ్, రాయపూడి అశోక్, కరకపల్లి డేవిడ్,మేకల భాస్కర్, జన్ని రాజశేఖర్ ఇసంపల్లి కృష్ణ,మడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి

..టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టే నిరసన ప్రదర్శనకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగ రాంబాబు ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా తనతోగు ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దయిరా బదిలీలు పదోన్నతుల షెడ్యూలను ఉపాధ్యాయులకు హాస్టల్ అదనపు విధులనుండి మినహాయింపు ఇవ్వాలన్నారు, జీవో నెంబర్ 317 అమలు తర్వాత సూపర్ న్యూ పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ ఖాళీలలో సర్దుబాటు చేయాలని జీవో నెంబర్ 317 బాధితుల పందుల అఖిల నీటిని పరిష్కరించాలని గతంలో పనిచేసిన సిఆర్టి లందరినీ రెన్యువల్ చేసి, పిఆర్సి బకాయిల బడ్జెట్లను వెంటనే విడుదల చేయాలన్నారు, కేజీబీవీ సిఆర్టి ల మాదిరిగా గిరిజన సంక్షేమ శాఖ మహిళా సిఆర్టిలకు కూడా మెటర్నిటీ సెలవులను వర్తింపచేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులందరికీ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల స్కేల్ వర్తింపజేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలను విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దానికి రిజర్వ్ ఫోన్ మంజూరు చేయాలన్నారు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని బోధన సిబ్బందికి సరిపడా రెసిడెన్షియల్ ఫర్దర్లను నిర్మించాలని జూనియర్ కళాశాలలుగా ఉన్నదీకరించి ప్రతి గిరిజన సంక్షేమ పథక పాఠశాలకు కనీసం ఇద్దరూపాయలను నియమించాలని ప్రధానోపాధ్యాయులు మరియు డిప్యూటీ వార్డెన్లు అధికారాలను స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్లో పాఠశాలలో మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగు ప్రధాన వైద్యాలు బి బావ్ సింగ్, మండల కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, డి నాగేంద్రబాబు, లక్ష్మణ్, బిక్షమయ్య, భానుచందర్, స్వాతి ,కె లక్ష్మి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టేందుకే ఎరియర్స్ జాప్యం

...23 నెలల 11వ వేజ్ బోర్డు బకాయి వేతనాలు ఒకే దఫా చెల్లించాలి ... ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట దీక్ష



**ఇల్లందు, సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో శనివారం సింగరేణి ఇల్లందు జీఎం కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గడ్డి ఎల్లయ్య. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య. ఏ ఐ టి సి బ్రాంచ్ కార్యదర్శి ఎం డి నజీర్ అహ్మద్ లు దీక్ష కూచునే వారికి దండలు వేసి ప్రారంభించారు. అనంతరం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డీ ఎల్లయ్య. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్.మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న సింగరేణి యాజమాన్యం. కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టి మెప్పు పొందేందుకే కార్మికులకు రావాల్సిన వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేస్తోందని నిందించారు. 23 నెలలకు సంబంధించి 11వ వేజ్ బోర్డులు పెరిగిన వేతనాలు ఒకే దఫా చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఎస్ఆర్, డిఫిర్ ట్యాక్సు, ఎమ్మెల్యేలకు ప్రత్యే నిధుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఖజానాకు గండి కొడుతోందని, దీనికి సింగరేణి యాజమాన్యం, సర్కారు సంఘం టిబిజికెఎస్ సహకరిస్తూ సంస్థను దివాలా తీయిస్తున్నారని అన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు సత్వరమే నిర్వహించాలని, ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ,బ్రాంచి సహాయ కార్యదర్శులు గడదాసు నాగేశ్వరరావు, కొంగర వేంకటేశ్వర్లు, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, బొల్లేద్దుల శ్రీనివాస్ ,భానోత్ బాలాజీ,సర్వర్ ,జగదీష్ ,హుస్సేన్ ,దాట్లవేంకటేశ్వర్లు, మురహరి, పాపారావు, ఓరేంశ్రీనివాస్ ,జక్కుల శ్రీనివాస్ ,ఇబ్రహీం,డి.విజయ్ కుమార్, గౌతమ్ ,బండి సీతారాములు, వేంగళ రవి, షేక్ వలి, రామారావు, ఐలయ్య, లింగన్న,బుచ్చి రెడ్డి, సాంబమూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగాయ్య తదితరులు శిభిరంలో పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**పాల్వంచ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** భక్తుల కోరిక మేరకు శనివారం నాడు వెంకటేశ్వర స్వామి కళ్యాణం చేయించినారు. 25 26 తేదీల్లో స్వామి వారి జన్మదినం సందర్భంగా 108 కలిశాలతో అభిషేకం. లక్ష తులసి దళాలతో అర్చన తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఎంజీఎం ప్రసాద్ ప్రకటించారు. ఈ కళ్యాణంలో ప్రధాన అర్చకులు ఎండ్ శేషాచార్యులు, వెంకట చార్యులు, కృష్ణ చందు, త్రిపాటి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

–కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 09 (మనంప్రతినిధి) :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలందరితో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు. కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంతాలకు గణేష్ ఉత్సవ కమిటీలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసు వారు సూచించే నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దల వద్ద నుండి సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్,వన్ టౌన్ సిఐ కరుణాకర్,టూ టౌన్ సిఐ రమేష్, త్రీ టౌన్ సిఐ మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన



**ఇల్లందు, సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా ఇల్లందులో శనివారం టిడిపి నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు. వేమూరి సాల్మన్ రాజు. మాట్లాడుతూ అక్రమంగా, అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరులేకపోయినా భీభత్స వాతావరణం సృష్టించి, తెలుగుదేశం నాయకులను హౌస్ అరెస్ట్ లు చేసి, నియంతలాగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. వేలమంది పోలీసులను మోహరించి, దుర్మార్గంగా చంద్రబాబు ని అరెస్ట్ చేసారని నిందించారు. అరాచక, విధ్వంసకర పాలన సాగిస్తున్న సైకో జగన్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నాడని, పోకాలం దాపురించి ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్యామ్ తీవరి, కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు,కంది రవి,నూక వెంకటేశ్వర్లు,గుళ్లోల మొగిలి,బాబు దేశవత్ శ్రీహరి, సుదర్శన్, వాడ సంజయ్, వాసం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యం లో ఆర్థిక సహాయం



**అశ్వాపురం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** అశ్వాపురం గ్రామానికి చెందిన యువ రైతు సిద్ది శివ దశ దిశ ఖర్చుల నిమిత్తం మండల మున్నూరు కాపు సంఘం ఆద్వర్యం లో 12000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో సంఘం అద్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు,నాయకులు తోట శ్రీనివాసరావు, కోలా నాగేశ్వరరావు, పడాల నాగరాజు,మండేపుడి నాగరాజు, కోలా భాస్కర్, పసుపులేటి సుబ్బారావు,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై ఆరుగురు పిల్లల్ని తీసుకెళ్తున్న వ్యక్తిపై కేసు

**పాల్వంచ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్) :**



ద్విచక్రవాహనంపై ఆరుగురు పిల్లల్ని తీసుకెళ్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం 10:30 సమయంలో బ్లూ కోల్ సిబ్బంది తమ విధులు నిర్వహిస్తుండగా ,బస్టాండ్ కూడలి వద్ద ఉండగా టిఎస్ 28 ఎన్ 7379 హోండా వాహనంపై ఒక వ్యక్తి ఆరుగురు పిల్లల్ని ఎక్కించుకొని వారి ప్రాణాలకు ప్రమాదం కలిగే విధంగావాహనాన్ని నడుపుతున్నాడు. పోలీసులు ఆ వాహనాన్ని నిలువరించి అట్టి వ్యక్తిని విచారించారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావుగా విచారణలో తేలింది. పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన బ్లూ కోల్ సిబ్బంది ఫిర్యాదు మేరకు అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# పేట'లో బిజెపి జెండా ఎగరాలి

## ...బిజెపి జాతీయ నాయకులు గరికపాటి మోహన్‌రావు

**దమ్మపేట, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** రాబోయే ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరాలని ఆ పార్టీ జాతీయ నాయకులు గరికపాటి మోహన్‌రావు పేర్కొన్నారు. దమ్మపేట గ్రామంలోని నెమలిపేట వద్ద భారతీయ జనతా పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఇంచార్జ్ డాక్టర్ భూక్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో గరికపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఒకసారి, తెలుగుదేశం ఒకసారి, వైయస్సార్ పార్టీ గెలిపించినా అందరూ ప్రజలను మోసం చేశారని, అందుకే బిజెపిని గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజల్నే కాదు జర్నలిస్టులనూ మోసం చేసిందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో పంచాయతీ మొదలుకొని ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకంలో బిజెపి వాటా ఉందని బిజెపి లేని పక్షంలో కొన్ని చోట్ల ఆఫీసులు తాళాలు తీసే పరిస్థితి కూడా లేదని అన్నారు. అలాగే ఈసారి మహిళలందరినీ బిజెపికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోన శ్రీశైలం చావా సురేష్ రెడ్డి కొండపల్లి శ్రీధర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ భూక్య సీతారామ నాయక్ ఎడ్లపల్లి శ్రీనివాస్ రామలింగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి విశ్వేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ముత్యాలరావు అశ్వరావుపేట మండల అధ్యక్షులు



వెంకటేష్ అన్నపరెడ్డి పల్లి మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి కన్వీనర్ శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముసలయ్య చెన్నారావు దమ్మపేట మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి

## ...డీసీఎంఎస్,వైస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** వైద్యో నారాయణో హరి ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులు దేవుళ్ళతో సమానమని డీసీఎంఎస్, వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆర్ఎంపి,వైద్యులు డాక్టర్ రౌతుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాత పాల్వంచ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విన్యశ్రీ ప్రథమ చికిత్స కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రోగులకు చికిత్స చేయాలని అన్నారు. పేద ప్రజల వద్ద నుండి అధిక ఫీజులు కట్టించుకోకుండా సేవా దృక్పథంతో ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు,రామశేషం రాజు (పెద్దరాజు ), పుప్పాల బాబు, బేతంశెట్టి విజయ్, సయ్యద్ యాకూబ్, బేతంశెట్టి వెంకట్, డాక్టర్ మస్తాన్,నాని, ఫరీద్, మణికంఠ, కంచర్ల రామారావు, మాలోత్ కోటి, వజ్జల రాము, సంతోష్, బాదావత్ రామకృష్ణ, హరి, కరీంతదితరులు పాల్గొన్నారు.

# మొరంపల్లి బంజర ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీ లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ ను పెంచాలని, అలాగే 30 పడకల ఆస్పత్రిగా చేయాలని మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వైద్యాధికారిని డాక్టర్ లక్ష్మీ సాహితీ వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు సంబంధించి క్యాంపులు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా మెరుగుపరచాలని, ప్రజలకు ప్రభుత్వమే మందులను పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు ప్రగతి శిలా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సత్యనారాయణ, వైఎస్ రెడ్డి, మంకెన వెంకటేశ్వర్లు,రావూరి సాంబశివ రెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని రేషన్ డీలర్లు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాల్లో చౌక దుకాణాల్లో బియ్యం సరఫరా ఎప్పుడు చేస్తారో తెలియని దుస్థితి నెలకుందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి.పున్నంచంద్ ఆరోపించారు. ఒక నెల ఒక తేదీలో సరఫరా చేస్తే ఇంకో నెల మరో తేదీలో ఇవ్వడం పరిపాటి గా మారిందని, దీంతో ప్రతి నెల రేషన్ దుకాణానికి ఏ తేదీన, ఏ సమయంలో వెళ్లాలో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంగా ఇష్టారాజ్యంగా పంపిణీ జరుగుతోందన్నారు. చౌక దుకాణాల ఎదుట బోర్డుల్లో స్టాకు వివరాలు ఉండటం లేదన్నారు. నెలకు ఎన్ని రోజులు పంపిణీ చేస్తారు ?, ఏ తేదీన మొదలుపెట్టి ఏ తేదీ వరకు బియ్యం ఇస్తారు ?, ఏ సమయంలో మొదలుపెట్టి ఏ సమయం వరకు ఇస్తారు ?, అసలు రేషన్ షాప్ పరిధిలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, ఎవరెవరికి ఎంత ఇస్తున్నారు, షాప్ ముందు ఎవరు ఈ విషయాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రతినెల బియ్యం ఎప్పుడు ఇస్తారోనని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో రోజు కూలీ చేసుకునేవారు పని మానుకొని చౌక దుకాణం ఎదుట కూర్చుని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కూలి నష్టపోయి యజమానుల దగ్గర ఇబ్బంది పడి సమయానికి రేషన్ బియ్యం అందక వారు పడే ఇబ్బంది అంతా ఇంతా కాదని ఆయన తెలిపారు. సమయ పాలన పాటించని డీర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం

## ... ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు, సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** రాజీ మార్గమే రాజమార్గమని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు మున్సిపల్ మ్యాజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ అంటే ప్రజా కోర్టు అని, కోర్టు లో ట్రాయల్ నడిచి తీర్పు వచ్చినట్లయితే ఒకరికి నష్టం ఇంకొకరికి లాభం జరుగుతుందని, అదే లోక్ అదాలత్ వచ్చి క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన కేసులు ఇరువురు వర్గాలు రాజీ చేసుకున్నట్లయితే తమ విలువైన కాలాన్ని డబ్బుని వృధా రాకుండా పోతుందని అన్నారు.కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రవ ంలో లోక్ అదాలత్ మెంబర్ దంతాల ఆనంద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్ ,జనరల్ సెక్రెటరీ సువర్ణపాక సత్యనారాయణ దొర, వైస్ ప్రెసిడెంట్ బి.రవికుమార్ నాయక్, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తీక్, ట్రెజరర్.కే.ఉమామహేశ్వరరావు, ఏపీపీలు వేముల రచిత ,కుంట శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు..

# డిసిసి అధ్యక్షులు పొడేం విరయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు

**– టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ – గాంధీ భవన్లో పోదెంను కలిసిన పట్టణ మండల అధ్యక్షులు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 09 (మనంప్రతినిధి):** రాజధాని హైదరాబాద్ గాంధీభవన్ లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన పట్టణ మరియు మండల అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు పోదెం విరయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . తమకు ఇచ్చిన అధ్యక్ష బాధ్యతలను సక్రమంగా నీర్వర్తిస్తామని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, పట్టణంలో ప్రతి వార్డుల్లో, మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, తమ మీద నమ్మకంతో తమకు బాధ్యతలు ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి,మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరికి,సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకి,మాజీమంత్రి సంభని చంద్రశేఖర్ కి,టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేకర్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ నాయకులు లోగానీ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు టిడిపి నిరసన



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్) :** చంద్రబాబు అరెస్ట్‌కు నిరసిస్తూ సారపాక గ్రామం లో మండల తెలుగుదేశం పార్టీ ఐటిసి టిన్టియుసి ఆధ్వర్యంలో సారపాక బస్ స్టాండ్ సెంటర్ నందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజలను పాలించేందుకు అధికారంలోకి రాలేదని, ప్రతిపక్షాలపై కక్ష సాధించేందుకు వచ్చాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గల్లా నాగభూషయ్య, కనకమెడల హరిప్రసాద్, బూర్గంపహాడ్ టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ, నెట్టెం భాస్కరరావు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# పీడితుల పక్షపాతి కామ్రేడ్ మావోకు విప్లవ జోహార్లు న్యూడెమోక్రసీ

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** చైనా విప్లవాన్ని విజయవంతం చేసిన కామ్రేడ్ మావోకు తిరుమలయపాలెం మండలం బచ్చోడులో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ మావో చైనాలో ఎన్ని విపత్కర పరిస్థితి ఎదురైనా మొక్కవోని దీక్ష వలె తన పోరాటాన్ని కొనసాగించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ )న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి మాగి లక్ష్మణ్, రామ్మూర్తి పార్టీ గ్రామ నాయకులు



పుల్లయ్య భగత్ సింగ్ ఉపేందర్ పాల్గొన్నారు

# మెగా లోకాదాలత్ లో కోర్టులో 2636 కేసుల పరిష్కారం

**మధిర, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** జాతీయ మెగా లోకాదాలతో భాగంగా శనివారం మధిర కోర్టులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో నమోదైన క్రిమినల్ మరియు సివిల్ కేసులను న్యాయమూర్తి టీ కార్తీక రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బెంచ్ పరిష్కరించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి టీ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడా హింసను ప్రేరేపించడం కానీ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతము కలిగించవద్దని ,ఈ సందర్భంగా కోరుతూ , మెగా లోకాదాలతో అందరూ ఉపయోగించుకొని సమాజంలో సుహృద్భావతారంలో జీవించాలని వ్యాఖ్యానించారు. అదేవిధంగా కేసుల పరిష్కారానికి సహకరించిన న్యాయవాదులు, పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగము , కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి అభినందిం చారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1031 కేసులు పరిష్కారం కాగా 1,73,200 జరిమానా విధించారు. అదేవిధంగా ఆదణపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1223 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 2,52,225 జరిమానా విధించారు. 6 సివిల్ కేసులు పరిష్కారం అయినవి. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరు జనార్దన్ రావు, సిరిశాల జగన్మోహన్రావు, కట్టా పూర్ణచంద్రరావు, చావలి రామరాజు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం ,కావూరి రమేష్, పల్లపోతుల కృష్ణారావు, నెల్లూరు రవి ,జే రమేష్, ఎం సతీష్ ,గంధం శ్రీనివాసరావు, కాకాని విజయ్ కుమార్, టి వెంకట్రావు



లతోపాటు కోర్టు సిబ్బంది బి .వెంకన్న ,ఎస్. దివి ,శరత్, బి. హనీషా, ఎస్. గోపాలకృష్ణ , సరయు మరియు పోలీసు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అప్రజాస్వామికం

### ....టిడిపి మండల అధ్యక్షుడు సత్యమోజి పరమేశ్వర చారి



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** సీఎం జగన్ తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు సిఐడి పేరుతో స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి అంటూ చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి మండల అధ్యక్షుడు సత్యమోజి పరమేశ్వర చారి అన్నారు. తన బండారం ఎక్కడ బయటపడుతుందోనని చంద్రబాబుపై కుట్రపన్ని అరెస్టు చేశారని ఆరోపించారు. అరెస్టు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తక్షణ విడుదల చేయాలని , ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి ప్రభాకర్. నాయకులు మంగ ,సాబీర్ ,నరసమ్మ కృష్ణార్జున ,ప్రభుదాస్ మధుసూదనాచారి, ముత్యాలు ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ధర్నా



**దమ్మపేట, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ దమ్మపేటలో టిడిపి నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు చాలా అమానుషమన్నారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఉండటాన్ని చూసి ఓర్వలేక ఈ కార్యక్రమం తలపెట్టారని వారన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షుడు ఎండి వలీ భాష గడ్డిపాటి సత్యం నందమూరి నాగు ఘట్టం ఎర్రప్ప నందమూరి సూర్యరావు మట్టా స్టాలిన్ కొండపల్లి కృష్ణ మూర్తి చందా సుబ్బారావు సాయిల రామారావు దొడ్డ మాధవరావు దొండపాడు చెన్నారావు నాయుడు వీరస్వామి నాయుడు సుబ్బారావు నాయుడు ప్రణతి లక్ష్మణరావు ములకలపల్లి బాధ్యులు కేసర్ లక్షణరావు మాజీ ఎంపీపీ అశ్వరావుపేట టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మతసామరస్యాలకు అతీతంగా గణపతి నవరాత్రులు

### ...డి.ఎస్.పి ఎస్ వి రమణ మూర్తి



**ఇల్లందు, సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** మతసామరస్యాలకతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఇల్లందు డిఎస్పి రమణమూర్తి పేర్కొన్నారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ సెప్టెంబర్ 18 మొదలయ్యే వినాయక చవితి కార్యక్రమాల లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు చోటియకుండా హిందువులు తమ పండుగను అత్యంత ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలన్నారు. ఇదే తరుణంలో ముస్లింలకు కూడా సెప్టెంబర్ 28న వినాయక నిమజ్జనంతో పాటు ముస్లింల ప్రత్యేక పండుగ మిలాద్ ఉల్ నబీ (ప్రవక్త పుట్టినరోజు) కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో హిందూ ముస్లిం అనే వర్గ వేదాలు రాకుండా వారి వారి సాంప్రదాయాలకు తగ్గట్టుగా ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా తమ తమ పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ఇల్లందుల "మతసామరస్యాలకతీతంగాపండుగలునిర్వాహించుకోవడం మీ పండగ మా పండగ అనే వర్గ బేదాలు లేకుండా నిర్వహించుకుంటున్నాము. గత కొన్నేళ్లుగా మసీదులో హజా అయ్యే సమయంలో దగ్గరలో ఉన్న మైకులు బ్యాండ్ మేళ చప్పుడు తగ్గించుకోవాలని ఇది తప్ప మాకు ఎటువంటి అభ్యంతరాలు లేవు అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ బంధువుల నుండి సంజీవరెడ్డి మాట్లాడుతూ మతసామరాష్యాలకు అతీతంగా ఇల్లందు పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు ముస్లింల పండగ హిందువుల పండుగ వేరువేరుగా కాకుండా అందరూ కలిసిమెలిసి చేసుకుంటున్నామన్నారు. ఎటువంటి వర్గం వర్గబేదాలకు తావులేదని వారు అభిప్రాయపడ్డారు.

# భరత్ విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణా భాషా దినోత్సవ వేడుకలు



**మధిర, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో శనివారం తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పాల్గొన్నారు.కాళోజీనారాయణరావు 109వ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ తెలంగాణ భాష దినోత్సవ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంరం తెలంగాణ భాషాభివృద్ధికి వారు చేసిన సేవలను గురించి కొనియాడుతూ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి,నాగరాజు,అజిమ్ ,పాషా,గణేష్,త్రివేణి,శశికళ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సన్నకారు రైతుల పై అధిక వడ్డీల భారం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ సన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం అప్పు కోసం వెళితే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రజా ప్రతినిధి తండ్రి వేధింపులకు గురైన అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి పురుగుల మందు తాగి చావుబ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ గ్రామానికి చెందిన కొందరు పుగుమందుల దుకాణ దారులు అధిక వడ్డీలకు దాదాపు 10 రూపాయల వడ్డీకి రైతులకు మందులు, ఎరువులు డబ్బులు అందించి వారిని డబ్బుల కోసం నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయం పై పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.పురుగు మందుల దుకాణ దారుల తీరు పట్ల రైతులు మండిపడుతున్నారు.సంబంధిత అధికారులు పోలీస్ శాఖ అధికారులు ఈ విషయం పై దర్యాప్తు చేసి ఇలాంటి వారి పై కటిన చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దశదినకర్మలకు హాజరైన రేగా సుధారాణి



**కరకగూడెం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తిప్పని శ్రీనివాస రావు కుమార్తె తిప్పని. స్పందన 17 సంవత్సరాలు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు శనివారం ఆమె దశదినకర్మలకు ఎంఎల్ఏ రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి, కరకగూడెం ఎంపీపీ రేగా కాళికా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ ఊకె.రామనాథం, చిరుమళ్ళ సర్పంచ్ పాయం.నరసింహారావు,గొల్లగూడెం సర్పంచ్ ఇర్ప.విజయ్ కుమార్,డిర్ డిపో సెల్సమేన్ కుంజ.దశరథం తదితరులు పాల్గొన్నారు.

**శ్రద్ధాంజలి ఘటించినరేగా సుధారాణి**

సమత్ బట్టుపల్లి గ్రామానికి చెందిన అ గ్రామ సమ్మక్క- సారలమ్మ గుడి నిర్వాహకులు పోలెబోయిన సుందరయ్య 92 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి హాజరై మృతదేహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య,సీనియర్ నాయకులు బైరిశెట్టి.చిరంజీవి, యువజన నాయకులు కటుకోజ్వల.దీలిప్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించిన టిడిపి



**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 9,(మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు రాజకీయ కక్ష సాధింపు చర్య అని మండల తెలుగుదేశం అధ్యక్షుడు దోమందల సామేలు ఆధ్వర్యంలో నాయకులు అరెస్టును ఖండించారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అణువు అణువునా విలువలతో బ్రతికే నాయకుడని ఆయన కుటుంబానికి అంతా అండగా ఉండాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు నాయుడు పర్యటనలకు,లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు పడుతున్న బ్రహ్మ రథాన్ని చూసి ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. తొందరలోనే జగన్ ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు వెంకటేశ్వర రెడ్డి,గురజాల సత్యనారాయణ,వరికోటి రవి,గోసు రామారావు, బుర్ర అనిల్,శీలం నాగిరెడ్డి, వీరమాచినేని నాని, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,కొర్లపాటి శ్రీనివాసరావు,జగన్, బోజెండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రజలకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉంటా

**–ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**– చావైనా బతుకైనా కొత్తగూడెం ప్రజలతోనే**

**– ఎవరెన్ని కుట్రలు చేసినా కొత్తగూడెంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (మనంప్రతినిధి)**: కొత్తగూడెం ప్రజలకు ఎల్లప్పుడూ తోడు నీడగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో నిరంతరం పాలుపంచుకుంటానని, తన నియోజకవర్గ ప్రజల సంతోషమే తన సంతోషమని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23 24 25 26 33 34 35 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సుమారు 16 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వనమా ప్రారంభించారు. కొత్తగూడెం ప్రజల రుణం తీర్చుకోవడం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిరంతరం పనిచేస్తానని వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు శాయశక్తులా అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, పనిచేస్తున్నానని అదే తన కర్తవ్యం గా ధ్యేయంగా భావిస్తున్నానని మన తెలిపారు. చావైనా బతుకైనా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతోనే తన ప్రయాణం అని వనమా తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని, దేశంలో కేసీఆర్ లాంటి సీఎం ఇంకెవరు లేరని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానికంలో సుమారు రెండు కోట్ల మంది వరకు, కెసిఆర్ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని వనమా తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల లాగా కొత్తగూడెం పాల్వంచ నగరాలను అభివృద్ధి చేస్తున్నానని వనమా తెలిపారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నట్లు, కొత్తగూడెం నియోజకవర్గంలో త్వరలో సుమారు వెయ్యి మంది పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నట్లు, నియోజకవర్గంలో మూడు వేల మందికి గృహలక్ష్మి కింద సొంత ఇల్లు కట్టుకునేందుకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కౌన్సిలర్లు కాసుల ఉమారాణి, సాహెరబేగం, అంబుల వేణు సత్యభామ, రావి మమత, శ్రీనివాసరెడ్డి, రుక్మాంగదర్, బండారి, కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, కాసుల వెంకట్ , యూసఫ్, సుందరరాజు, రావి రాంబాబు, కొట్టి వెంకటేశ్వర్లు కేకే శ్రీను పోస్ట్ ఆఫీస్ వాసు చల్లా శంకర్ ,భాస్కర్, కాసుల సాయి ,కుమారస్వామి, జానీ ,నిషార్ ,సుందర్, తొడలు బుచ్చయ్య దాసరి నాగేశ్వరరావు హైమద్ మరియు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వనమా పర్యటన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున వనమాకు ఘన స్వాగతం పలికారు.

# కలహాలు లేని సమాజమే నిజమైన అభివృద్ధికి దృశ్యరూపం

– జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 09 (మనంప్రతినిధి)** : క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి (న్యాయమూర్తి) మాట్లాడుతూ, సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుటుంబ కలహాలను విడనాడి తమ యొక్క కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆధాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి భానుమతి తెలిపారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు.కక్షిదారులకు మధ్యాహ్నం పులిహోర, అరటి పండు,మంచినీటి సదుపాయాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి అడేపు నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత, పీపీ రాధా కృష్ణ మూర్తి, ఎ పి పి పీవీడీ లక్ష్మి , విశ్వశాంతి, లావణ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రటరీ రావిలాల రామారావు, సాహు సంతోష్,లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.పురుషోత్తమరావు, పి నిరంజన్ రావు, జ్యోతి విశ్వకర్మ , నాగ స్రవంతి, బెంచ్ మెంబర్లుగ ఎ. పార్వతి,రావిలాల రామారావు, బి. దేవదాస్, రఫిక్ పాషా వ్యవహరించారు.సీనియర్, జూనియర్ మహిళన్యాయ వాదులు పాల్గొన్నారు.కక్షిదారులకు మధ్యాహ్నం పంపిణీ చేసిన పులిహోర, అరటిపండు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఏర్పాటు చేశారు. సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు.

# మడుపల్లిలో హెల్త్ క్యాంపు




**మధిర, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వీరాజ్ నాయక్, పారా మెడికల్ సిబ్బంది సంయుక్తొగా మడుపల్లి 7వ వార్డు పరిధి ఆర్ సి ఎం చర్చ్ సమీపమున ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి ప్రజలుకు రక్త పరీక్షలు నిర్వహించి తగిన మందులు 7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించినారు. ఇంటింటికి పరిసరాల పారిశుధ్యం గురించి ప్రజలను చైతన్య పరిచి ఆరోగ్య సూత్రాలు బోధించినారు. అదేవిధంగా దోమలు పుట్ట కుండా, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి అని, జ్వరం లక్షణాలు వుంటే వెంటనే బస్తీ దవఖానా వైద్యు లను సంప్రదించండి అని సూచించారు. వారం రోజులు పాటు పారా మెడికల్ సిబ్బంది గ్రామంలో వైద్య సేవలు బృందం వారిగా అందించనున్నట్లు డా. పృథ్వి రాజ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరివేక్షకులు డెంగీ, మలేరియా నోడల్ పర్సన్ ఆర్ వి సుబ్బలక్ష్మి, ఆరోగ్య విస్తరణ అధికారి సనప గోవింద్, హెల్త్ విసిటర్ బి కౌసల్య, సీనియర్ ఎఎన్ఎమ్ డి లీల, రెండవ ఎఎన్ఎమ్ చిత్ర సునీలా, హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరరావు, మెప్మా అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.35.40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

.. ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)** : పినపాక నియోజకవర్గంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రూ.35.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ లో ఆర్.యం.ఎస్.ఏ నిధులు రూ.2.70 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజిబివి) ను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ రేగ కాంతా రావు బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవరణలో డి హచ్ ఫ్ టి నిధులు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న నూతన భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ముఖ్యమంత్రి కేసీఅర్ మన జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారు. మనం కేసీఅర్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5సీట్లు, ఖమ్మం జిల్లా లోని 5 సీట్లు గెలిపించుకుని కేసీఅర్ కి కనుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈసారి మనం మన పార్టీ నీ గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్, బూర్గంపహాడ్ జడ్పిటిసి శ్రీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగనవాడి సమ్మెను జయప్రదం చేయండి

...ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు



**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్)** : 48 సంవత్సరాలుగా కనీస ఉద్యోగ భద్రత లేకుండా ఉద్యోగం చేస్తున్న అంగన్ వాడి ఉద్యోగులందరిని బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాల పూర్తవుతున్న ఇంతవరకు ఆ ఉద్యోగుల బతుకుమారలేదన్నారు. గౌరవ వేతనం పేరుతో అతికొద్ది వేతనం ఇస్తూ ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గానికి చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు . అంగనవాడి ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం 26,000 చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడి ఉద్యోగులకు గ్రాటిటీ చెల్లించాలని, టీచర్స్ కు 10 లక్షల బెనిఫిట్ హెల్పర్స్ కు 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఆఫీస్ బ్యారర్స్ పేరబోయిన మోహనరావు గారపాటి అశోక్, వీరు నాయక్, గుండె పొంగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే చంద్రబాబు అరెస్ట్...?

.. చంద్రబాబు గారి అక్రమ అరెస్టుపై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు ... ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో తెలుగుదేశం ధర్నా , రాస్తారోకో..!

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై తెలుగు తమ్ముళ్లు భగ్గుమన్నారు. అంబేద్కర్ సెంటర్లో ధర్నా, పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే ఏపీ సిఐడి పోలీసులు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని విమర్శించారు. ఆర్థిక నేరాలలో చిక్కుకొని 16 నెలలు చిప్పకూడుతున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును జైలు పాలు చేయాలనే నేపంతో కుట్రలకు తెర లేపారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలలో విశ్వాసం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి బెదిరింపులు, దౌర్జన్యం ,అక్రమ అరెస్టులతో పాలన కొనసాగిస్తున్న విషయం యావత్ ప్రజానీకం గమనిస ్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో రోజు రోజుకు చంద్రబాబునాయుడు పై విశ్వాసం, తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని ,జగన్మోహన్ రెడ్డి జరగబోయే ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో అరెస్టులకు పురమాయి స్తున్నాడని విమర్శించారు. అంతకుముందు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డేం విజయ్ రాష్ట్ర కార్యదర్శి నాగళ్ళ మురళి , ఖమ్మం పార్లమెంటు అధికార ప్రతినిధి బీవీ రాఘవులు ఖమ్మం నగర నాయకులు నల్లమల రంజిత్, ప్యారిస్ ఎంకన్న, గుండ పిన్ని నాగేశ్వరావు, బడే సాహెబ్, ఎర్నం జేమ్స్, మేకల సత్యవతి తాటిశెట్టి స్వాతి, రంగు శెట్టి మంగమ్మ, శౌలం స్వాతి ,ఝాన్సీ తలపనేని జయరాం, పెద్దినేని రామారావు ,గొర్రె ముచ్చు రాజు సత్యనారాయణ మంకెన శీను చావా కోటేశ్వరరావు అ తదితరులు నాయకులు పాల్గొన్నారు



# జిల్లా, సిటీ, బ్లాక్, మండల అధ్యక్షుల శిక్షణా శిబిరంలో జిల్లా నేతలు

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** హైదరాబాద్ లోని ఆర్టీసి కల్యాణమంటపంలో శనివారం జరిగిన జిల్లా, సిటీ, బ్లాక్, మండల అధ్యక్షుల శిక్షణా శిబిరంలో జిల్లా నేతలతో కలిసి డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి ఠాక్రే పువ్వాళ్లను అభినందించారు. ఏఐసిసి, పిసిసి పిలుపులను జిల్లా లో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి,గాలి దుర్గారావు,కొమ్మినేని రమేష్ బాబు,కాసర చంద్రశేఖర్ రెడ్డి,శివ వేణు,పెద్దబోయిన దుర్గాప్రసాద్,కాపా సుధాకర్,దగ్గుల రఘుపతి రెడ్డి,గోళ్ళ అప్పారావు,తలారి చంద్రప్రకాష్, కళ్లెం వెంకటరెడ్డి,భూక్యా బాలాజీ నాయక్ ,వ ంగిలాల్ ,స్వర్ణ నరేందర్,వేముల కృష్ణప్రసాద్, కందుల వీరబాబు,కొర్రపాటి సాల్మన్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించన ున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలను, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో, వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, వైరా పట్టణంలో, కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలాన్ని సందర్శించనున్నారని తెలిపారు. ఆయా మండలాలు, పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలు, ప్రారంభోత్సవాలతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొంటారన్నారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



# విహే ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం :** స్వామి వివేకానంద చికాగో ఉపన్యాసం 130 వ వార్షికోత్సవం సందర్భంగా వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగ విద్యార్థిని , విద్యార్థులకు ఎమ్మెస్ ఆఫీస్ , టాలీ , మహిళలకు ప్రత్యేకంగా మెహందీ మరియు బ్యూటీషియన్ కోర్సులు సోమవారం 11 సెప్టెంబర్ 2023 నుండి ప్రారంభించబడతాని కావున నిరుద్యోగ మహిళలు , యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు . ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు కేశవలాల్ పటేల్ , జయంత్ పటేల్ లు పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో విహే బాధ్యులు రాగిణి , రాముడు , కళ్యాణి లు పాల్గొన్నారు . ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నెంబర్లను 8466056999 , 96393 45999 సంప్రదించవలసిందిగ కోరారు .



# చంద్రబాబు అరెస్ట్‌కు ఖండన

## టిడిపి మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్



**కరకగూడెం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరుమీద అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక మాజీ ముఖ్యమంత్రిని అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తదనే భయంతో స్కీముల పేరుతో అక్కడ సీఎం జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగన్‌కు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం మాజీ సర్పంచ్ పాయం. లక్ష్మీనారాయణ,ఈసం. సత్యనారాయణ పాల్గొన్నారు

# దళితుల అభ్యున్నతి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాకారం

**ఇల్లందు, సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** దళితుల అభ్యున్నతి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాకారమవుతుందని బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి , ఏఎంసి వైస్ చైర్మన్ బాధావతు లాల్ సింగ్ బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఇన్చార్జి–ఇల్లందు మేకల శ్యామ్ పేర్కొన్నారు. శనివారం ఇల్లందు మున్సిపాలిటీలోని 19వ వార్డు నందు 19వ వార్డ్ నందు ఎస్సీ సెల్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ ఇంచార్జ్ మేకల శ్యామ్,మాట్లాడుతూ సబ్బండ వర్ణాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా హరిప్రియను తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు ఆదురి రవి , సారపాక వసంత ,రాచపల్లి శ్రీనివాస్, బొప్పి భాగ్యలక్ష్మి , కొత్తపల్లి నవీన్ , అబ్బూరి సునీల్, కుక్క రాము , నూతనంగా ఎన్నిక కాబడిన 19 వార్డ్ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు మద్ది నరసింహ, రేళ్ళ నరసింహ , చింతలచెరువు శేఖర్, బొప్పి ఉపేందర్, రేళ్ళ వెంకటేష్ , సంతోష్ , పాల్గొన్నారు



# సిరి చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషాదినోత్సవం

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్) :** త్రీ టౌన్ గుట్టలబజార్ లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషాదినోత్సవాన్ని జరుపుకున్నారు . ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సోమయ్య అద్యక్షతన వహించారు . ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి ప్రసేన్ ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి తెలంగాణ యాస , భాషలను రక్షించుకోవాలని తెలుగు భాష మీద అభిమానం పెంచుకోవాలని కోరారు . సుభాషిణి ప్రసంగిస్తూ కాళోజి నారాయణరావు ఆశయాలను పాటించాలని కోరారు . ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు ఎం రవిందర్ , అధ్యాపకులు శ్రీనివాస్ , రామారావు , రమేష్ , శ్రీలత , రాణి తదితరులు పాల్గొన్నారు .



# తెలుగు భాషాభ్యసన అభివృద్ధి వేదిక ఆవిర్భావం



**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** ఖమ్మంలోని రిక్కాబజార్ పాఠశాల లో (లిప్త ) తెలుగు భాషాభ్యసన అభివృద్ధి వేదిక ఆవిర్భావ సభశనివారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు లిప్త తెలుగు భాషాభ్యసన అభివృద్ధి వేదిక కన్వీనరు యలగందుల సుచరిత అధ్యక్షత వహించారు. పిల్లలను స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దటమే లిప్త లక్ష్యమని వివరించారు. పొత్తూరు సీతారామారావు ప్రారంభ ఉపన్యాసం చేసారు. కన్నెగంటి వెంకటయ్య కాళోజీ సాహిత్యం, వారి నిరాండబరత్వాన్ని తెలిపారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లుని , వెంకటయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో షఫీ ,సుజాత , కొంగ్రదు బ్రహ్మం, రాము, నాగేశ్వరరావు, దేవయ్య. వేదన, సీత , మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు .

# రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు

**– కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమలు : వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ నాయక్**



**ఏన్కూరు, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్ ను అమలు చేసి, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలంలోని మహిళ కూలీలను ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను, వరంగల్ రైతు డిక్లరేషన్ ను మహిళా కూలీలకు వివరించారు. బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెలియజేశారు. ఇందిరమ్మ రైతు భరోసా ద్వారా భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని, అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. రైతులకు, రైతు కూలీలకు రైతుబీమా, రైతులకు సరిపడా నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈసారికి అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోతు నరసింహారావు, ధర్మసోత్ శ్రీను నాయక్, బానోతు రణసింగ్, మాలోతు నాగేష్, బిక్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రమేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో తోడుగా పూర్వ విద్యార్థులు

**– ఆర్థిక సాయంతో మేమున్నామంటూ ధైర్యం**



**కారేపల్లి, సెప్టెంబర్9 (మనం న్యూస్):** ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ తోటి స్నేహితురాలికి మేమున్నామంటూ స్నేహితులు ముందుకు వచ్చారు. సింగరేణి మండలంలోని గాంధీ నగర్ గ్రామానికి చెందిన ఎజ్జు రవి, సునిత దంపతులు గత నెల 22 వ తేదీన ఖమ్మం లోని ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా బైపాస్ రోడ్డులోని శ్రీశ్రీ సర్కిల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలకు తీవ్ర గాయాలు కాగా సునీత కు రెండు కాళ్ళు విరిగాయి. ఆమె ఒక కాలును కోల్పోగా మరో కాలు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. భర్తకు ఒక కాలు విరిగింది. వారి కి చికిత్సకు కు 8 లక్షల వారకు ఖర్చు అవుతాయని, ఇద్దరి పరిస్థితి దారుణంగా ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కారేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో 1993 లో పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు శనివారం ఖమ్మం లోని హాస్పిటల్ కి వెళ్ళి భార్యాభర్తలను పరామర్శించి 13 వేల రూపాయలను కుటుంబసభ్యులకు అంద జేసీ తమ స్నేహబంధాన్ని చాటిచెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల ప్రసాద్, జానకి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం

**– సింగరేణి డైరక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 09 (మనం ప్రతినిధి):** సింగరేణిలో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి అన్ని విధాలా సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ సుముఖంగా ఉన్నారని సింగరేణి డైరక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం పేర్కొన్నారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం డైరక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్. బలరామ్ సిఎంఓ పి.సుజాత మెయిన్ హాస్పిటల్ లో పని చేసే అన్ని శాఖల డాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పా) ఎన్ బలరాం మాట్లాడుతూ, సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా ఇటీవల మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని, తదనుగుణముగా ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగంగా ప్రాథమికంగా ఈ మధ్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను మన ఆసుపత్రులలోనే కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మన ఆసుపత్రులలో కూడా 5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చామని అన్నారు. అదే విధంగా సింగరేణి లోని అన్ని ఏరియాల్లో గల ఏరియా ఆసుపత్రులు, డిస్పెన్సరీలలో అన్ని వేళలా అన్ని రకాల మందులను మరియు వైద్య పరికరాలని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత మరియు నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బంధి యొక్క లభ్యత మరియు వారి సేవల వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిఎంఓ పి.సుజాతను ఆదేశించారు.హాస్పిటల్ లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు సంబంధిత జనరల్ సర్జన్, జనరల్ ఫిషియన్, ఈఎన్టి, గైనిక్, అనెస్థీషియా మొదలగు అన్ని విభాగాల డాక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి లో వేచి ఉన్న కొందరు ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ద్వారా ఆసుపత్రి లో అందుతున్న సేవల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా చికిత్స నిమిత్తమై వేచి ఉన్న మరి కొందరిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పా ఎన్. బలరాంతో పాటు సిఎంఓ పి.సుజాత, ఏసిఎంఓలు విక్టర్ వందనం, సునీలా, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు

# తుది దశకు చేరుకున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణం

**-- ప్రహరీ నిర్మాణానికి దాతలు సహకరించాలి**

**--విలేకరుల సమావేశంలో సర్పంచ్ స్రవంతి**



**కారేపల్లి, సెప్టెంబర్9 (మనం న్యూస్)** ;ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి గ్రామపంచాయతీ ప్రజలతో పాటు, ఇతర గ్రామాల నుంచి పంచాయతీకి వచ్చే ప్రజలందరి సౌకర్యార్థం స్థానిక బస్టాండ్ సెంటర్లో చేపడుతున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణం తుది దశకు చేరుకుందని సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ సింగరేణి పంచాయతీ ప్రజలకు కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణం చేపడతానని ఎన్నికల హామీగా ఇచ్చానని, ప్రస్తుతం బస్టాండ్ సెంటర్లో సుమారు ఆరు లక్షల రూపాయలతో మాదారం డోలమైట్ మైన్స్ అధికారుల సౌజన్యంతో చేపడుతున్న నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. కమ్యూనిటీ టాయిలెట్లకు నిర్మాణానికి సహకరించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతం, మాదారం డోలమైట్ మైన్స్ యాజమాన్యం, సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మూత్రశాలల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, రేకుల షెడ్డు నిర్మించేందుకు దాతలు సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ ప్రజల కోసం గంగమ్మ తల్లి ఆలయం పక్కన సింగరేణి సంస్థ సహకారంతో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం సైతం కొనసాగుతుందని త్వరలో ప్రజలందరికీ అందుబాటులోకి రానందన్నారు. తన హాయంలో శక్తి వంచన లేకుండా పంచాయతీని అభివృద్ధి చేశానని, రాబోయే కాలంలో సైతం మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**కూసుమంచి, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో గల ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ,కూసుమంచి మండలంలో గల నేలకొండపల్లి రోడ్ లో ,దార వెంకన్న అధ్యక్షతన ఆటో డ్రైవర్ల మీటింగ్ జరిగింది . ఈ మీటింగులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు ఓర్సు వెంకన్న మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల అందరికీ ప్రభుత్వ వెంటనే గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని కోరారు. దళిత బంధుని ఇవ్వాలని, లైసెన్సులు,రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధార వెంకన్న , యూనియన్ అధ్యక్షులుపులిపాటి వెంకన్న ,ధారా వెంకటనారాయణ , ఎం మహేష్ ,ఎండి పాషా, రఫీ ,వెంకన్న ,బల్లి వెంకన్న ,జ్వాల వీరస్వామి ,రేపాలలె వెంకటేశ్వర్లు , వీరు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంపు పట్ల హర్షం

**కారేపల్లి రూరల్, సెప్టెంబర్9 (మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ 4016 రూపాయలకు పెంచడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో దివ్యాంగుడు కొండమీద నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు దివ్యాంగులపై ఎనలేని ప్రేమ ఉందని ఈ విధమైన పెన్షన్ పెంపుతో అది మరొకసారి రుజువైందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే కచ్చితంగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా కావాలన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ టిఆర్ఎస్ కు పోటీ కాదని ప్రతిపక్షాల పసలేని విమర్శలను ప్రజలు పట్టించుకోరు అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, నాయకులు సుడిగాలి బిక్షమయ్య, పోట్ల రామచంద్రయ్య, సర్పంచ్ బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, స్థానిక వార్డు సభ్యులు మన్మధరావు, యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, బాణోత్ కోటి, గుగులోత్ హరు, మల్సూర్, బాణోత్ వీరన్న(చక్రం), ఎర్రబోలు విజయ, పోలూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



మనం
మహబూబాబాద్

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు

## –జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.ఛత్రు నాయక్



**దంతాలపల్లి సెప్టెంబర్09 (మనం న్యూస్):**ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్ అన్నారు. దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలోని పెద్దముప్పారం క్లస్టర్ గ్రామాల రైతులతో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి ఏ ఓఛత్రు నాయక్ మాట్లాడుతూ సాంప్రదాయ నూనగింజల ఆయిల్ ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన తర్వాత 4 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో నిరంతర ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని తెగుళ్ల,చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగులో చాలా తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట తుఫాను, వడగండ్ల వానలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుంటుందని దీనికి కోతుల బెడద,అడవి పందుల బెడద, దొంగల బెడద, ఆయిల్ ఫామ్ పంటలకు ఉండదని ఆయిల్ ఫామ్ సాగులో ఖర్చు చాలా తక్కువగా, కూలీల అవసరం చాలా తక్కువ వరకు ఉంటుందని ఒక వ్యక్తి పది ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సులువుగా పర్యవేక్షించొచ్చని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల నిరంతర దిగుబడి ఆదాయంతో రైతుల ఆర్థిక పురోగతి అత్యున్నత దశకు చేరుకొని రైతు మాత్రమే కాకుండా రైతుల భావితరాలు కూడా ఆయిల్ ఫామ్ తో లబ్ధి పొందే అవకాశం ఉందని ఇతర పంటలతో పోలిస్తే ఖర్చులు పోను ఆయిల్ ఫాం సాగు వలన ఏడాదికి ఎకరాకు నికరంగా లక్ష రూపాయలు ఆదాయం మిగులుతుందని ఆయన తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం కోసం అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న, పత్తి బొబ్బర్లు, పెసర్లు,కందులు, ఉలువలు,పొద్దు తిరుగుడు, అరటి, బొప్పాయి, వేరుశనగలాంటి పంటలు పండించవచ్చు అని ఐదు సంవత్సరాల తర్వాత కూడా కోకో మరియు పొట్టి మిరియాలు మొదలగు పంటలను అంతర పంటలుగా పండించి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు.రైతు పండించిన దిగుబడిని రైతు పొలాల నుండి నేరుగా ఫ్యాక్టరీ కి తరలించిన వారి గెలల రవాణా చార్జీలను ప్రభుత్వ రంగ సంస్థ టీఎస్ ఆయిల్ ఫడ్ సంస్థ భరిస్తుందని తెలిపారు.ఇట్టి ఆయిల్ ఫామ్ సాగుకు అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయని ఇందుకు నీటి వసతి ఉండాలని, ఆయిల్ ఫామ్ సాగు వల్ల వాతావరణంలో ఆక్సిజన్ స్థాయిలు పెరిగి ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయిల్ ఫామ్ తోటలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నిరంతర వర్షాలు నీటి వనరులతో సస్యశ్యామల వాతావరణం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటల సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ పంట యాజమాన్యం అంతర పంటల సాగుపై రాయితీలు కూడా కల్పిస్తుందని దీనితోపాటు డ్రిప్పు పరికరాలపై సబ్సిడీ కూడా ఇస్తుందని ఆయిల్ ఫామ్ సాగుపై ఎక్కువ మొత్తంలో రైతులకు సబ్సిడీ ఇచ్చే ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులకు మూడు సంవత్సరాలకు గాను 41,325 ఎకరానికి అదనంగా లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ రాకేష్, మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్,వ్యవసాయ విస్తరణాధికారులు సందీప్, దీక్షిత్ కుమార్, రైతుబంధు సభ్యులు, టి ఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా ఏపి సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



**మహబూబాబాద్ సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టీ టిడిపి మహబూబాబాద్ పార్లమెంటు అధ్యక్షులు –కోండపల్లి రామచంద్రరావు ఆద్వర్యంలో ,.ఖి జగన్ దిష్టి బోమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ .40 సం.లు గా తెలుగు ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసిన వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న సైకో సి ఎం జగన్మోహన్ రెడ్డి నీవు చేస్తున్న పనులను చూసి తెలుగు ప్రజలు నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణ,సభలకు వస్తున్న ప్రజాస్పందన తట్టుకోలేక కుట్రపూరితంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పథకంలో యువకులకు శిక్షణ ఇవ్వడానికి పెట్టె ఖర్చులో అవినీతి ఆరోపణలు పేరిట అరెస్ట్ చేయడం విచిత్రంగా ఉందని అన్నారు.కేంద్రం వెంటనే జోక్యం చేసుకొని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి జగన్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అరెస్టును ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదులు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఖండిస్తూ బాబుకు అండగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.భూక్య సునీత మంగీలాల్ టిడిపి మహ.బాద్ ఇంచార్జ్ మాట్లాడుతూ సైకో జగన్ కేవలం అధికారం అడ్డుపెట్టుకొని ఎఫ్ఐఆర్ లో పేరు లేకున్నా, చంద్రబాబు పాత్ర ఏముందో వివరించ కుండా కుట్రపూరకన్ గా అరెస్ట్ చేయడం రాజ్యాంగ వ్యవస్థ ను అవమానించటమెనని, రాబోవు ఎన్నికలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కారిక్రమంలో దారవత్ వెంకటేశ్ నాయక్ టిడిపి డోర్నకల్ ఇంచార్జ్,ప్రెమ్ చంద్ వ్యాస్ పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి, మహ.బాద్, బయ్యారం, కేసముద్రం,ఇనుగుర్తి మండల పార్టీ అద్యక్షులు కారంగుల శ్రీనివాస్,కోటేశ్వర్ రావు,ఎల్లయ్య,భీమనాయక్ హరికిశన్ ఎస్టి పార్లమెంట్ అద్యక్షుడు,రాంరెడ్డి పార్లమెంట్ రైతు కార్యదర్శి, కడారి ఎల్లయ్య టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదాన కార్యదర్శి ,రాజు, బాలు, చంద్రయ్య, శ్రీను, సుమన్, వీరన్న, వీరారెడ్డి, వీరన్న, తదితరులు పాల్గోన్నారు.

# సర్పంచ్ ను పరామర్శించిన నవీన్ రావు



**మరిపెడ, సెప్టెంబరు 9(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ లచ్చతండ గ్రామ సర్పంచ్ బానోతు భిక్కు నాయక్ తల్లి బానోత్ లక్ష్మి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు లచ్చతండాలో లక్ష్మి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఒడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, తేజవత్ రవీందర్, మాజీ సర్పంచ్ బాబు నాయక్, లక్పతి తదితరులున్నారు.

# బిజెపి డోర్నకల్ ఎమ్మెల్యే టికెట్ కు దరఖాస్తు

## –నరసింహుల పేట జెడ్పిటిసి భూక్యా సంగీత



**దంతాలపలి,్లసెప్టెంబర్ 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని డోర్నకల్ నియోజకవర్గం నుండి శాసన సభ్యురాలుగా పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నాంపల్లి లో నరసింహుల పేట మండల జడ్పిటిసి బిజెపి డోర్నకల్ నియోజకవర్గ నాయకురాలు భూక్య సంగీత దరఖాస్తు చేసుకోవడం జరిగింది. శనివారంఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ తను రాజకీయంగా గత 15 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధిగా పనిచేస్తున్నానని ఒకసారి ఎంపీటీసీగా రెండుసార్లు జెడ్పిటిసిగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నానని ఆమె తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా ఐ కమాండ్ ఆదేశిస్తే ఎమ్మెల్యే బరిలో ఉంటానని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాస కోల్పోయారని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు మార్పును కోరుతున్నారని, ఆ మార్పు బిజెపి పార్టీ ద్వారానే సిద్ధిస్తుందని విశ్వసిస్తున్నారని ఆమె తెలిపారు. నియోజకవర్గం లో అధర్మ పాలన సాగుతుందని ఆ పాలన నుండి ప్రజలను విముక్తి చేయడం కోసం బిజెపి శాసనసభ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే బిజెపి జెండాను నియోజకవర్గం లో ఎగరవేయడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# అర్హులందరూ ఓటు హక్కును పొందాలి

## – ఓటర్ ఐకాన్ మౌంటనర్ భూక్య యశ్వంత్ నాయక్




**మరిపెడ, సెప్టెంబరు 9(మనం న్యూస్):** 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని, ఓటు విలువను తల్లి దండ్రులకు, బంధువు లకు వివరించాలని ఓటర్ ఐకాన్ మౌంటనర్ భూక్య యశ్వంత్ నాయక్ సూచించారు. శనివారం మరిపెడ మునిసిపల్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలో నిర్వహించి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం స్వాప్ లో తొర్రుర్ ఆర్డీవో జి. నర్సింహారావుతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓటు హక్కు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు ప్రాధాన్యతను అధికారులతో కలిసి వివరించారు. ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్నసయ్యా, మరిపెడ తహసీల్దార్ సైదులు, కమిషనర్ రాజు, సిరోల్ తహసీల్దార్ దామోదర్, కురవి తాహసీల్దార్ సునీల్, టీటీడబ్లూటీసీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వీడబ్ల్యూజేసీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ఆర్ ఐ నంద కుమార్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే ఎంపీ



**మరిపెడ, సెప్టెంబరు 9(మనం న్యూస్):** రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గానికి నిధులు మంజూరు చేయటంపై కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మరిపెడకు 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయటంపై ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కొసం తోడ్పాటు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు చేయూతనందించటం ఆనందంగా ఉందన్నారు.

## రేపు భారత్ బచావో సభ

**కురవి సెప్టెంబర్ 09 (మాన్ న్యూస్):** రేపు కురివి మండల కేంద్రలో జరిగే భారత్ బచావో బహిరంగ సభను విజయవంతం చేయాలని భారత్ బచావో నియోజకవర్గ కన్వీనర్ నానావత్ భూపాల్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురవి మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని భూపాల్ నాయక్ మాట్లాడుతూ.... భారతదేశంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజల మీద రుద్దడం ద్వారా రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, అందుకు నిదర్శనమే శాంతియుతంగా దేశ రాజధానిలో ధర్నా చేస్తున్న రైతులపై వందల కేసులు మోపడమే అందుకు నిదర్శమన్నారు. ప్రజా వెతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు.విద్యారంగలో మోడీ సర్కారు కనీస బడ్జెట్ కేటాయించకుండా, పాఠ్యపుస్తకాల్లో కాషాయీకరణ మత విద్వేషాలు రెచ్చగొట్టే పాఠాలు పెట్టడం అంటే కిందిస్థాయి కులాలకు వ్యతిరేకమైన చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్యారంగానికి కనీసం ఎనిమిది శాతం బడ్జెట్ కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలందరూ రేపు జరగబోయే భారత్ బచావో సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో రాష్ట్ర నాయకుడు భీమా నాయక్,అంగోత్ బాలకృష్ణ నాయక్, సందీప్, వినోద్ నాయక్, విష్ణు నాయక్, రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు ప్రజలు ఐక్యంగా కృషిచేయాలి...

### – ప్రజలకు అవగాహన కల్పించిన పోలీస్ లు

**దంతాలపల్లి సెప్టెంబర్09 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని అంబెడ్కర్ సెంటర్ లో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా, సైబర్ క్రైమ్,డైల్ 100,శీటీమ్,చైల్ కెర్ పలు అంశాల పై ప్రజలకు అవహోహాన్ కల్పించారు,ఈ సందర్భంగా ఏ ఎస్సై తార చెందు మాట్లాడుతూ నేరాలు,మరియు చట్టాల పై చట్టాల పై ప్రజలు అవగాహన ఉంటేనే నేరాలను నియంత్రించ వచ్చని అన్నారు,సెల్ ఫోన్ లద్వారా పలు సైబర్ నేరాలు జరుగుతున్నాయినని అన్నారు,ప్రజలు అప్రమత్తంగా సెల్ ఫోన్ లను వాడాలని అన్నారు,లేకుంటే బ్యాంకులలో ఉన్న డబ్బులని దొంగిలించే అవకాశం ఉందని అన్నారు,పిల్లల పట్ల పలుజాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు, బాలికలు,మహిళలు ఇబ్బంది కలిగే,,ప్రమాదాలకు గురికాకుండా శీటీమ్స్ ను ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి పోలీసులుఏ ఎస్సై తారచేందు, హెడ్ కానిస్టేబుల్ సూర్యప్రకాష్ రెడ్డి,వెంకటయ్య,,కానిస్టేబు ఆకుల గణేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ రవీంద్రరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ నాయక్

**మహబూబాబాద్ సెప్టెంబర్ 09 (మనం న్యూస్):** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ రవీందర్రావు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు, సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ శనివారం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో తక్కల్లపల్లి రవీందర్రావు ను దుశ్యాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. సెప్టెంబర్ 9వ తారీఖున జన్మించిన రవీందర్రావు వైబ్రేషన్ లేనివారు, అన్నారు. విశ్వామిత్రుడికి ప్రతిరూపం, తాటాకు మంటలాంటికోపిస్ట్, నచ్చితే, నమ్మితే ప్రాణాలు ఇస్తారని, అన్నారు. నేడు ప్రపంచ కార్మిక వర్గానికి విప్లవాన్ని అందించిన 'మావో' వర్ధంతి అని అంతేకాకుండా 2009లో కేసీఆర్ తో కలిసి నిరాహార దీక్ష చేశారాన్నారు. రాష్ట్రాన్ని సాధించారు అలాగే తొమ్మిదో తారీఖు సెంటిమెంటుతో అనేక కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు.సంఖ్య 9 జ్యోతిష్య శాస్త్ర ప్రకారం ఎంతోమంది మేధావులు ముందుకు వెళుతున్నారని అలాగే ద్రోణాచార్యులు అయితే నేను ఏకలవ్యుడు శిష్యుడిగా ఉంటానని వారి ఆశీర్వాదంతో పాటు మానుకోట ప్రజల ఆశీర్వాదంతో మానుకోట శాసనసభ్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆలయాలను అపవిత్రం చేస్తున్న ఎర్రబెల్లి

### మచ్చలేని ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేయడం తగదు

### – మాజీ పిఎసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి

**తొర్రూరు సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** ఆలయాలను అపవిత్రం చేస్తున్న ఎర్రబెల్లి కి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, ఆగమ శాస్త్ర నిబంధనలను తుంగలో తొక్కి దేవాలయాల పవిత్రతను మంట కలుపుతున్నాడని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు.శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ....వల్మిడిలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి రాజకీయ కార్యక్రమంగా మార్చాడని, ప్రజలను, మహిళలను బలవంతంగా తరలించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రామునికి ఎడమవైపున ఉండాల్సిన సీతమ్మ విగ్రహాన్ని కుడి వైపు పెట్టి ఆగమశాస్త్ర నిబంధనలను మంట గలపడమే కాక.. అదే సరైన పద్ధతి అని సమర్ధించుకునే ప్రయత్నం చేశాడన్నారు. వల్మిడిలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగిన రోజు గ్రామంలో ఒకరు చనిపోయారని, ఊర్లో శవం ఉండగా విగ్రహ ప్రతిష్టాపన ఎలా చేస్తారని ప్రశ్నించారు.భద్రాద్రి ఆలయంలో రామునికి ఏ పక్కన సీతమ్మ ఉందని, దాన్ని ఎర్రబెల్లి గుర్తెరగాలని అన్నారు.ధ్వజస్తంభం ఎంత బరువు ఉన్నదన్న దానిపై అంచనా లేకుండా ఎక్కడం వల్ల అది కూలిపోయిందని తెలిపారు. కురాలికి తెలుగు రాదనడం హాస్యాస్పదమన్నారు.మీ నాయకుడు ఎర్రబెల్లికి ఇంగ్లీష్ వచ్చా అని ప్రశ్నించారు. 70 ఎకరాలు ప్రజాసేవకు ఝాన్సీ రెడ్డి కేటాయిస్తుందని మంత్రిగా ఉండి ఎర్రబెల్లి ఒక్క ఎకరమైన కేటాయించాడని ప్రశ్నించారు. మచ్చలేని మా నాయకురాలు ఝాన్సీ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా విభాగం కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల మండల అధ్యక్షురాలు ప్రశాంతి,నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కాందాడి అశోక్ రెడ్డి, మేకల కుమార్, ముద్రబోయిన వెంకన్న, సుంచు సంతోష్, బిక్షం గౌడ్, మనోహర్, వరప్రసాద్, శీలం హరిత, వెంకట్ రెడ్డి, దీకొండ మధు, రాయి పెల్లి రాజు, కుమారస్వామి, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గీతాంజలి పాఠశాలకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డు

**ఖమ్మం, సెప్టెంబర్ 9(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న గీతాంజలి పాఠశాల ప్రతిష్టాత్మకమైన అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డును పాఠశాల తరుపున డైరెక్టర్ టి.అరుణ్ అందుకున్నారు. ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఐటిసి కొహినూర్ హోటల్‌లో జరిగిన గ్లోబల్ కె.–12 ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో ఈ అవార్డును అరుణ్ అందుకున్నారు. ఉన్నతమైన ప్రమాణాలతో విద్యారంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్నందుకు గాను ఈ అవార్డును అందచేశారు. ఈ అవార్డు సాధించడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ టివి అప్పారావును, పాఠశాల డైరెక్టర్లు టిపి పద్మ, టి.అరుణ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.




## కాంగ్రెస్ కమిటీల్లో ...

(మొదటి పేజీ తరువాయి)

సంపాదించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ సభ్యులుగా మాజీ ఎంఎల్ఏ చందా లింగయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు నియమితులయ్యారు.

**పొంగులేటి శిబిరంలో జోష్...**

ఎవరూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తన అనుచరులకు రోజురోజుకి పార్టీలో ప్రాధాన్యత పెరుగుతూ వస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యునిగా రెండు కీలక పదవులు పొంగులేటిని వరించగా, ఆయన శిబిరంలోని కీలక నేత మువ్వా విజయబాబుకు తాజాగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీలో చోటు దక్కింది. 24 మందితో కూడిన మెనిఫెస్టో కమిటీలో మువ్వాను సభ్యునిగా నియమిస్తు ఏఐసీసీ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కమిటీ చైర్మన్ గా శ్రీధర్ బాబును నియమించింది. ఖమ్మం డీసీసీబీ చైర్మన్ గా పనిచేసిన మువ్వాకు రైతుల సంక్షేమానికి ఎంతగానో పాటుపడ్డారనే మంచి పేరుంది. అదేవిధంగా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పొంగులేటి శిబిరంలోనూ ఆయన కీలక నేతగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మువ్వాకు ఈ పదవి రావడం పట్ల అటు పొంగులేటి అనుచరులు, ఇటు మువ్వా అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఏఐసీసీ తనపై నమ్మకముంచి కీలక బాధ్యతల్లో నియమించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో పనిచేసి తనకిచ్చిన ఈ పదవికి న్యాయం చేకూరుస్తానని ఆయన పేర్కొన్నారు.

## పదికి పది సీట్లు కానుకిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వరదల్లో పని చేశాం. మీరేం చేశారు..? ఎక్కడ నిద్రపోయారో చెప్పాలన్నారు. అలాంటి వాళ్ళను మనం గెలిపించుకోవాలలి. మనకు పని చేసే వారినే మనం గెలిపించుకోవాలి..ముఖ్యమంత్రి కేసీఆర్ మన జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారు. మనం కేసీఅర్‌కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5సీట్లు, ఖమ్మం జిల్లా లోని 5 సీట్లు గెలిపించుకుని కానుకగా ఇవ్వాలని కోరారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

పినపాక నియోజకవర్గంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. రూ.35.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బూర్గంపాడులో ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.2.70 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవరణలో డిఎంఎఫ్‌టి నిధులు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న నూతన భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు శివారు హనుమాన్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రథంగుట్ట అర్బన్ పార్క్ ను ప్రారంభించారు. అనంతరం పార్క్ అవరణంలో మొక్కలు నాటారు .మణుగూరులో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5 కోట్లతో టీఎస్ ఆర్టీసి నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు పురపాలక సంఘం పరిధిలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.25 కోట్లతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు